క్లుప్తంగా

వైద్యశిబిరం



కేసముద్రం : మండలంలోని భుక్యా రాంతండా జీపీ శివారు అవుసలితండాలో ఇనుగుర్తి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్ సురేష్ వైద్యసిబ్బందితో కలిసి 63 మందికి పరీక్షలు నిర్వహించారు. వారికి మందులను పంపిణీ చేసి, పలువురి నుంచి రక్తనమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ భిక్షపతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మెడికేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో..



తొర్రూరు రూరల్ : మండలంలోని గోపాలగిరిలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. స్థానికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ వై.రమ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డాక్టర్ కోట నరేష్, సంస్థ కోఆర్డినేటర్ శైలాజ, శోభారాణి, కిరణ్, రాధాకృష్ణ, సందీప్, శ్రీధర్ పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక


చంద్రశేఖర్


గొడిశాల రఘు

దంతాలపల్లి : పీఆర్‌టీయూ మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాగిరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా గొడిశాల రఘుతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు భద్రినారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుమాధవరెడ్డి, రాష్ట్ర బాధ్యులు ఆగయ్య, తొర్రూరు ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం, నర్సింహులపేట అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్



దోర్నకల్ : మున్సిపల్ పరిధిలో జ్వరాలు విస్తరించకుండా చర్యలు చేపడుతూ అప్రమత్తంగా ఉన్నామని మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి తెలిపారు. యాదవనగర్‌లోని 1, 11, 12, 13, వార్డులలో ఫాగింగ్ చేసి బ్లీచింగ్ ఫౌడర్ చల్లి దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ వార్డులలో నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కౌన్సిలర్ పోటు జనార్ధన్, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి రక్షించాలి

దంతాలపల్లి: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి రక్షించాలని ఇన్‌చార్జ్ సీఈఓ నర్మద అన్నారు. 'నాటుదాం ఒక మొక్క- అమ్మపేరు మీద' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం మొక్కలు నాటారు.

గార్ల: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చిన్నగూడూరు: నిరసన తెలుపుతున్న నాయకులు



దోర్నకల్‌లో ..



రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం


మరిపెడ: ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న దోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్


తొర్రూరు: మాట్లాడుతున్న దయాకర్‌రావు

ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టబోమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు గురువారం పలు మండలాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు, ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేసి రహదారులపై రాస్తారోకో, బ్యాంకుల ఎదుట ధర్నా చేపట్టాయి. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనలో కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్


బయ్యారం: ధర్నాలో పాల్గొన్న హరిప్రియ


కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో ..


దంతాలపల్లిలో..


కురవి: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధిపై చైర్మన్, వైస్ చైర్మన్ శ్వేతపత్రం విడుదల చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి డిమాండ్ చేశారు. ఈమేరకు ఇంటింటికి సీపీఐ వార్డుబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 20, 21, 24 వార్డుల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి నిధులు తేవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ విఫలమయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.


మురుగు నీటిని చూపుతున్న సీపీఐ నాయకులు

కార్యక్రమంలో నాగెల్లి యాకమ్మ, ఎర్రోజు పద్మ, ఆలేటి మహేష్, డొనికెని రమేష్, పుల్లకండం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాబితా ప్రకటించాలి

నెల్లికుదురు : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ జాబితాను ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ లో మేనేజర్‌కు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణ మాఫీ లబ్ధిదారులకు మాఫీ డబ్బులు అందించేందుకు గ్రామాల వారిగా తేదీలు ప్రకటించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. లేకుంటే రైతులను జమ చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు సైదులు, పుల్లయ్య, శ్రీను రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ ఘనత కాంగ్రెస్‌దే..


సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

పెద్దవంగర : రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బొమ్మెరబోయిన రాజు యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ మంత్రి దయాకర్‌రావు రుణమాఫీపై రాజకీయాలు మాని రైతులకు అండగా నిలవాలని హితవు పలికారు. పాలకుర్తి నియోజకవర్గంలో పంటసాగుకు పదేళ్ల పాటు పాలనలో ఉన్న మాజీ మంత్రి ఎందుకు నీరు అందించలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సొంత నిధులతో నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఓరుగంటి సతీష్, ముత్తినేని శ్రీనివాస్, బానోతు వెంకన్న, సోమన్న, గోపాల్, దాసరి శ్రీనివాస్, లింగమూర్తి, బీసు హరికృష్ణ, రాంబాబులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



దోర్నకల్ : మానుకోట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తాళ్లూరి బాబు వర్ధంతిని పురస్కరించుకుని ఎంపీపీఎస్‌లో శీలం శ్రీను, ఎడమకంటి రవి, శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం 65 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. బాబు వర్ధంతిని మండలంలోని ఉయ్యాలవాడ క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించారు. ఈ మేరకు తాళ్లూరి బాబు విగ్రహానికి ఆయన కుమారుడు, కుమార్తె పూలమాలలు వేసి నివాళులర్పించారు.

షోయబుల్లాఖాన్ వర్ధంతి

కురవి/గూడూరు/ మరిపెడ : షోయబుల్లాఖాన్ నేటితరం జర్నలిజానికి స్ఫూర్తిదాయకమని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ముక్తవరం సత్యనారాయణ అన్నారు. ఆయా మండల కేంద్రాల్లో గురువారం షోయబుల్లాఖాన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

మహబూబాబాద్ : మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ వెంకన్న, కమిషనర్ రవీందర్, కౌన్సిలర్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన బొల్లోజు సులోచన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ సహకారంతో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు.

డీసీఈబీ నిధులు ఆడిట్ చేయాలి

మహబూబాబాద్ అర్బన్ : డీసీఈబీ నిధులపై

సంక్షిప్త సమాచారం

ఆడిట్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, మండల అధ్యక్షుడు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మార్వాడీ తీజ్

దోర్నకల్ : దోర్నకల్ మెయిన్ రోడ్డులో గురువారం మార్వాడీ తీజ్ (సాతూమాతా) వేడుకలు వైభవంగా నిర్వహించారు. కన్యాలాల్ లడ్డా, సత్యనారాయణలడ్డా గృహాల్లో నిర్వహించిన తీజ్ వేడుకలకు మార్వాడీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలంతా రోజంతా ఉపవాస దీక్ష చేసి రాత్రి సాతూమాతకు పూజలు నిర్వహించి చంద్ర దర్శనం చేసుకుని ఉపవాస దీక్షను విరమించారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

గూడూరు : ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయాలని ఎమ్మెల్సీ రవీందర్‌రావు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరించి మాట్లాడడం సరికాదని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన విమర్శించారు.

రాజన్న మృతి ఉద్యమానికి తీరనిలోటు

బయ్యారం : గంగావత్ రాజన్న మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు అని టీఎస్ టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు వీరునాయక్ అన్నారు. మండలంలోని సింగారంలో గురువారం రాజన్న సంతాపసభ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, మాట్లాడారు. నాయకులు శ్రీనివాస్ నాయక్, భద్రు నాయక్, రవీందర్ నాయక్, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరంలో గురువారం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సినీనటుడు చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశామని ఆయన అభిమాని రేణుకుంట్ల గణేష్ అన్నారు. అనంతరం దాతలు గణేష్, సుజాత దంపతులను సన్మానించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్ : సామాజిక న్యాయ సమరంలో బహుజన న్యాయవాదులను భాగస్వాములను చేసి సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధన లక్ష్యంగా ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఐఎల్‌పీఏ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం దేవరాజ్ గౌడ్ అన్నారు. ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి బీసీ న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కోర్టు ప్రాంగణంలో గురువారం పోస్టర్లు ఆవిష్కరించారు.

బాధ్యతల స్వీకరణ

మరిపెడ/మరిపెడ రూరల్ : మరిపెడ వ్యవసాయ శాఖ ఏడీఏగా కె.విజయ్‌చంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యలు చేపట్టిన ఏడీఏ విజయ్‌చంద్ర, ఇటీవల జిల్లా వ్యవసాయ అధికారి బాధ్యతలు చేపట్టి మరిపెడ సందర్శనకు వచ్చిన విజయనిర్మలను మరిపెడ వ్యవసాయ శాఖ మండల అధికారి వీరసింగ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధికారులకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆటో, బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

దంతాలపల్లి : ఆటో, బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలైన గురువారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన వీరన్న తన భార్య లావణ్యతో కలిసి మండలంలో కుమ్మరికుంట్లలో ఓ వివాహానికి వెళ్లి వస్తున్నారు. అదే గ్రామానికి చెందిన బత్తిని కృష్ణ దంతాలపల్లి నుంచి ఆటోతో కుమ్మరికుంట్లకు వెళ్తున్నాడు. తూర్పుతండా సమీపంలోని ఆటోలో డీజిల్ పోసుకొని రోడ్డుపై వస్తున్న క్రమంలో అటుగా వస్తున్న బైక్, ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ కృష్ణకు, వీరన్న, లావణ్యకు స్వల్ప గాయాలయ్యాయి.

పట్టపగలే ఇంట్లో చోరీ

- బంగారు ఆభరణాల అపహరణ

కేసముద్రం : పట్టపగలే ఓ ఇంటి తలుపు బేడాన్ని పగులగొట్టి ఇంట్లోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 6 తులాల బంగారాన్ని గురువారం అపహరించారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బుర్ర సంపత్ గుమస్తా పనికి కేసముద్రంవెళ్లగా, అతడి భార్య గౌతమి టీచర్‌గా పనిచేస్తు, స్కూల్‌కు వెళ్లింది. దీంతో ఇంటి వద్ద ఉన్న సంపత్ తల్లి రఘునమ్మ ఇంటికి తాళం వేసి వరంగల్‌లో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లింది. ఈక్రమంలో ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గుర్తించిన గుర్తుతెలియని వ్యక్తులు, వెనుక తలుపు బేడాన్ని రాడ్డుతో పగుల గొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలోని 6 తులాల బంగారు ఆభరణాలు, రూ.6వేల నగదును అపహరించి పరారయ్యారు. దంపతులు సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మురళీధర్‌రాజు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చోరీకి పాల్పడిన వ్యక్తులు ఉపయోగించిన రాడ్లను గుర్తించారు. అనంతరం క్లూస్‌టీం ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎంత బంగారం అపహరణకు గురైందనే విషయం స్పష్టత రాలేదని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళలకు రక్షణ కల్పించాలి


మహబూబాబాద్ అర్బన్ : మాట్లాడుతున్న మధు


కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న మహిళా సభ్యులు

మహబూబాబాద్ అర్బన్ : దేశంలో మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య ఒకేషనల్ కళాశాలలో గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థినులతో కలిసి నిరసన చేపట్టారు. కోల్‌కతాలో మహిళ వైద్యురాలిపై దాడులు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. జిల్లా కో కన్వీనర్ సూర్యప్రకాశ్, రాజేష్, మహేష్, వినయ్, ప్రణయ్, మనస, మమత, సోని, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

కొత్తగూడ : మహిళలకు రక్షణ కల్పించాలని మొండ్రాయిగూడెం మాజీ సర్పంచ్ బంగారి భారతి డిమాండ్ చేశారు. ఈ మేరకు కోల్‌కతా వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ స్నేహశీల మహిళా గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బంగారి నరేష్, కుమారస్వామి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

గార్ల : మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే విరాళాలను ఎండోమెంట్ ఖాతాల్లో వేయకుండా, నిధుల దుర్వినియోగం చేస్తుడడంపై విచారణ జరిపించాలని బంజారా యువజన సేవా సంఘం మండల నాయకుడు భూక్యా హరినాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులు ఇచ్చే విరాళాలు కనీసం ప్రజలకు తెలియకుండా ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఓ వారానికి ఒకసారి విధులకు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో బి.మల్లిబాబు, బి.అశోక్, ఎర్ర భద్రు, రామ్‌సింగ్, ఎం.శ్రీను, గోపి, బిక్కు తదితరులు పాల్గొన్నారు. ఇదే విషయంపై ఎండోమెంట్ ఈఓ నందనం కవితను సాక్షి వివరణ కోరగా తాను జిల్లాలోని అన్ని మండలాల్లో గల దేవాలయాలను పర్యవేక్షించాలని, అందుకే రోజూ విధులకు రాలేకపోతున్నానని చెప్పారు. ఎండోమెంట్ నిధుల్లో ఎలాంటి దుర్వినియోగం జరగలేదని పేర్కొన్నారు.

'దేశంలో పెరిగిన పేదరికం, నిరుద్యోగం'


శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న వెంకట్రామయ్య

గార్ల: దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగాయని ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య ఆరోపించారు. గురువారం గార్లలోని అంబేద్కర్ భవనంలో జరిగిన పీవైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రపంచ మార్కెట్‌పై పెత్తనం కోసం బహుల సామ్రాజ్యవాద దేశాలు పోటీపడుతున్నాయన్నారు. దేశ సంపద, అడవుల్లోని సహజ వనరులను ఆదాని, అంబానీలకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సక్రు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్, రవి, లింగన్న, పాపిరెడ్డి, గణేశ్, మోతీలాల్, మనోహర్, నర్సయ్య, ఆంజనేయులు, రవి, సతీశ్, రజిత, మోనిత, కల్పన, అఖిల పాల్గొన్నారు.

రుణమాఫీకి షరతులు విధించొద్దు

మహబూబాబాద్ రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చారి హరీష్ అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని లక్ష్మీపురం(బి) గ్రామంలో గురువారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి హరీష్ మాట్లాడారు. రూ.30వేల కోట్లతో చేయాల్సిన రుణమాఫీని కేవలం రూ.17 వేల కోట్లతోనే సరిపెట్టి పేద, మధ్య తరగతి రైతులకు మొండిచేయి చూపిందని విమర్శించారు. నాయకులు అలకుంట్ల ఎల్లయ్య, వార్డు మాజీ సభ్యురాలు చారి విమల, వెంకన్న, భద్రమ్మ, కేతమ్మ పాల్గొన్నారు.

పాసు పుస్తకం ఉన్న రైతులకు..


సమావేశంలో మాట్లాడుతున్న హరీష్

దంతాలపల్లి : రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఏలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసి తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం ఇచ్చారు.

మరిపెడ రూరల్: అమృతండాలో..



కురవి: భంగ్యా తండాలో..



తొర్రూరు రూరల్‌లో..



గుడుంబా స్థావరాలపై దాడులు


కురవి: సీరోలు మండలం బీల్యా తండాలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై నగేష్

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని మొట్లతండాలో గురువారం గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అలాగే నలుగురిపై కేసు నమోదు చేశారు. రూరల్ సీఐ సర్వయ్య గుడుంబా వల్ల కలిగే కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఏఎస్సై రహమత్ అలీ, హెడ్ కానిస్టేబుల్ జాకీర్, సిబ్బంది పాల్గొన్నారు.

కేసముద్రం : ఇనుగుర్తి మండలంలోని కాశీరాంతండాలో గుడుంబా స్థావరాలపై గురువారం కేసముద్రం పోలీసులు దాడులు చేశారు. దాడుల్లో 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు. అదే విధంగా కేసముద్రం మండలం సప్పిడిగుట్ట తండాలో ప్రజలకు అవగాహన కల్పించారు.

గుడుంబా తయారు చేస్తే చర్యలు

కురవి : గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని నేరడ శివారు చీమ్లా, భంగ్యా తండా గ్రామాల్లో పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 200 లీటర్ల గుడుంబా పానకాన్ని పారబోసి, 20 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు.అలాగే సీరోలు మండలం కాంపల్లి శివారు బీల్యా తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 20 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసి, 12 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

గుడుంబా నిర్మూలనకు సహకరించాలి

బయ్యారం : మండలంలోని జగ్నాతండాలో ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 12 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 100 లీటలర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు.

మరిపెడ రూరల్ : మరిపెడ మండలం అమృనాయక్‌తండా, ధరావత్ తండా, రాము తండాలో మరిపెడ ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై గురువారం దాడులు నిర్వహించారు. 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

తొర్రూరు రూరల్ : మండలంలోని దుబ్బతండా శివారు భీముడి తండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు గురువారం దాడులు చేశారు. 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఎస్సై ఉపేందర్, పోలీసులు ప్రభాకర్‌రెడ్డి, తిరుమలేష్, శ్రీనివాస్, శ్రీలత, తారాచంద్ పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మరిపెడ రూరల్ : వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బుర్హాన్‌పురంలో వ్యవసాయ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ శ్రామికుల సర్వే నిర్వహించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికుల వేతనం రోజుకు రూ.600 పెంచి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన నేటికి ఒక్క హామీని కూడా నెరవేర్చాలేదన్నారు. కార్యక్రమంలో బాణాల రాజన్న, నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, గుగ్గిళ్ల లచ్చమ్మ, రాములు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.